# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | సోమవారం, 01 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 267 | పేజీలు 06 | వెల : 6/-


## కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, కావ్య



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కడియం కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దీపాదాస్ మున్షి సమక్షంలో వీరు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కడియం శ్రీహరి, కావ్యకు దీపాదాస్ మున్షి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కడియం కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత కే. కేశవరావు, ఆయన కుమార్తె హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యే ఫిరాయింపులు మొదలయ్యాయి. పలువురు నేతలు కాంగ్రెస్ బీఆర్ఎస్ గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలో వరసగా కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరటం ప్రతిపక్ష బీఆర్ఎస్‌లో తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో భారి విజయం సొంతం చేసుకున్న కాంగెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లోనూ అధిక సీట్ల గెలుపే టార్గెట్‌గా పావులు కదుపుతోంది.

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- రైతులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్
- ఎండిపోయిన పంటల పరిశీలన
- రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతా



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

"పంట ఎండిపోయిందని అధైర్యపడొద్దు.. ధైర్యంగా ఉండండి.. అధికారులు వచ్చినప్పుడు నష్టం వివరాల ను రాయించుకోండి. మేం అండగా ఉంటాం"అని రైతులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు భరోసా ఇచ్చారు. ఎండిన పంట పొలాల పరిశీలనలో భాగంగా.. ఆదివారం జనగా మ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాలో, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం సింగారంతండా, మొండికుంట తండా, సూర్యాపేట మండలం ఎర్కారం గ్రామాల్లో పర్యటించారు. అక్కడి రైతులతో మాట్లాడారు. "యాసంగిలో ఎన్ని ఎకరాల్లో వరి సాగు చేశారు. ఎంత పెట్టుబడి పెట్టారు. కరెంటు ఎన్ని గంటలు వస్తోంది. కాలువల ద్వారా నీళ్లొస్తున్నాయా. బోర్లలో నీళ్లు ఉన్నాయా.. రైతుబంధు వచ్చిందా.." అని అడిగి తెలుసుకున్నారు.

### నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయంటూ..

కేసీఆర్‌కు రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. పొట్టదశకు వచ్చిన పంట నీళ్లు లేక ఎండిపోయిందంటూ కన్నీళ్లుపెట్టుకున్నారు. జనగామ జిల్లా ధరావత్ తండాలో మహిళా రైతు అముగోతు సత్తెమ్మ మాట్లాడుతూ.. "సారూ.. ఎనిమిది ఎకరా ల్లో వరి వేసినం. రూ.3 లక్షలకుపైగా పెట్టుబడులు అయినయి. కాలువ నీళ్లు రాక.. రూ. 1.80 లక్షలు ఖర్చుచేసి నాలుగు బోర్లు వేయించినం. వాటిలోనూ నీళ్లు సరిగా పడలేదు. పంటంతా ఎండిపోతోంది. ఇక మాకు దిక్కె వరు.." అంటూ కన్నీరు పెట్టుకుంది. కుమారుడి పెళ్లి పెట్టుకున్నా మని, అప్పులు కూడా పుట్టట్లేదని వాపోయింది. దీంతో "బిడ్డా బాధపడకు.. మళ్లీ వచ్చేది మనమే. బాధలన్నీ తీరుతయి. అందాక రూ.5లక్షల చెక్కు పంపిస్తా.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెచ్చిస్తరు" అని భరోసా ఇచ్చారు.

### సాగు నీళ్లు రావడం లేదంటూ..

తర్వాత కేసీఆర్ సూర్యాపేట జిల్లాలోని సింగారం, మొండికుంట తండాల్లో ఎండిపోయిన పొలాలను పరిశీలించారు. రైతులు దయ్యాల వెంకటనారాయ ణ, ధరావత్ సురేశ్, భూక్యా శ్రీను, ఆంగోతు హర్జా, గుగులోతు సుశీలతో మాట్లాడారు. ఈ రెండు తండాల్లో 250 ఎకరాల వరకు వరి వేయగా.. పూర్తిగా ఎండిపోయిందని రైతులు తెలిపారు. గత ఐదారేళ్లు ఎస్సారెస్పీ కాలువ ద్వారా గోదావరి జలా లు రావడంతో.. పంటలు బాగా పండాయన్నారు. ఈ యాసంగి సీజన్ మొదట్లో కాల్వల ద్వారా నీళ్లు వదలడంతో.. వరి వేశామని, కానీ ఇప్పుడు నీళ్లు రాక పంటలన్నీ ఎండిపోయాయని వాపోయారు. రోజులో 16 గంటలే కరెంట్ వస్తోందని.. అదికూడా 16 సార్లు ట్రిప్ అవుతోందని పేర్కొన్నారు. ప్రభు త్వం నుంచి నష్టపరిహారం వచ్చేలా చూడాలని వేడుకున్నారు. అనంతరం కేసీఆర్ సూర్యాపేట మండలం ఎర్కారం చేరుకున్నారు.

### మళ్లీ అప్పుల పాలవుతున్నాం..

ఎర్కారం గ్రామంలో రైతు కొదమగుండ్ల వెంకటయ్య, సరోజనమ్మ పొలాన్ని కేసీఆర్ పరిశీలించారు. ఈ సమయంలో సరోజనమ్మ కేసీఆర్ వద్దకు వచ్చి విలపించింది. "మీరు సీఎంగా ఉన్నప్పుడు సాగునీళ్లు వచ్చేవి. సంతోషంగా ఉన్నాం. ఇప్పుడు కష్టాలు మొదలయ్యాయి. కాలువ నీళ్లు రావట్లేదు. ఐదెకరాల్లో వరి ఎండింది. మళ్లీ అప్పుల పాలు అవుతున్నాం" అని మిగతా 6లో..

## మోడీని గద్దెదించాల్సిందే..



- మోడీ మ్యాచ్ ఫిక్సింగ్
- అప్రకటిత ఎమర్జెన్సీని ప్రతిఘటించాలి
- బీజేపీ 180 సీట్లు గెలవడమే కష్టం : ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీలో ఇండియా ఫోరం నేతలు

**న్యూఢిల్లీ :** ప్రధాని మోడీ మ్యాచ్ పాల్పడుతున్నారని, మ్యాచ్ ఫిక్సింగ్ లేకుండా 400సీట్ల నినాదం సాధ్యం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహు ల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘంలో బిజెపి మనుషులు ఉన్నారని తీవ్రమైన ఆరోపణ గుప్పించారు. అంపైర్లను ఒత్తిడి చేసి, ఆ టగాళ్లను కొనుగోలు చేసి, కెప్టెన్లను బెదిరించి మ్యాచ్‌లు గెలవడాన్ని క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ అంటారని రాహుల్ పేర్కొనారు. ఇవిఎంలు, మ్యా చ్‌ఫిక్సింగ్, సోషల్ మీడియా, ప్రెస్‌పై ఒత్తిడి లేకుం డా బిజెపి 180 సీట్ల కంటే ఎక్కువ సీట్లు గెలవలేద ని తేల్చి చెప్పారు. లోక్‌సభ ఎన్నికల కోసం ప్రధాని అంపైర్లను ఎన్నుకున్నారని, ఈ ఎన్నికల మ్యాచ్‌కి ముందే తమ జట్టు ఆటగాళ్లైన ఇద్దరిని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. పేదల నుండి రాజ్యాంగాన్ని లా క్కోవడం కోసం ప్రధాని మోడీ 34 మంది క్రోనీ క్యాపిటలిస్టులను మ్యాచ్ ఫిక్సింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను మనీ ల్యాం డరింగ్ కేసులో ఈడీ అరెస్ట్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆమ్‌ఆద్మీ పార్టీ , ఇండియా కూటమి అగ్రనేతలు ఢిల్లీలో ఆదివారం చేపట్టిన లోక్‌తంత్ర బచా వో ర్యాలీలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. బహిరంగ సభలో సోనియాగాంధీ, ప్రియాంక, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్, ఎన్‌సి నేత ఫరూక్ అబ్దుల్లా, శివ సేన(యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాక్రే, వామపక్ష నే తలు ఏచూరీ, డి.రాజా, దీపాంకర్ భట్టాచార్య, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆర్‌జెడి తేజస్వీ యాదవ్, టిఎంసి నేత డెరెక ఒబ్రియె న్, ఢిల్లీ ముఖ్యమంత్రి భార్య సునీత, జెఎంఎం నేత, మాజీ సిఎం హేమంత్ సోరెన్ భార్య కల్పనా సో రెన్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అని, కానీ ఎన్నికల ముందు తమ బ్యాంక్ ఖాతాలన్నీ మూసివేయబడ్డాయని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల కోసం తాము ప్రచారాలు నిర్వహించాలని, కార్మికులను రాష్ట్రాలకు తరలించి పోస్టర్లు వేయాలని, కానీ బ్యాంక్ ఖాతాలు మూసివేస్తే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, హేమంత్ సోరేన్‌లను మిగతా 6లో..

## స్పీడ్‌గా సిట్ దర్యాప్తు

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు వేగవంత మైం ది. ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. రో జుకో ట్విస్టు చోటు చేసుకుంటోంది. కేసులో కీలకంగా ఉ ండి, పరారీలో ఉన్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు సోమవారం హైదరాబాద్‌కు రానున్నట్లు సమాచారం. మరోవైపు ఈ కేసులో నిందితులైన పోలీస్ అధికారుల నేరాంగీకారం, కస్టడీ రి పోర్టు ఆధారంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రముఖ లీడర్లకు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. సదరు నేతల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు, ముగ్గురు ఎంఎల్ఎలు, ఇద్దరు ఎంఎల్‌సిలు ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు ఇప్పటికే న్యాయ సలహాలు తీసుకుంటున్నట్టు తెలిసింది. దర్యాప్తులో సేకరించిన నిందితుల కాల్‌డేటా, వాట్సాప్ చాటింగ్స్, ఫార్మా, రి యల్ ఎస్టేట్, ఐటి కంపెనీలకు చెందిన బాధితులు అందించిన సమాచారం ఆధారంగా సంబంధిత లీ డర్లకు నోటీసులు ఇవ్వనున్నారు. ఇందుకు ప్రణీత్‌రావు, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు స్టేట్‌మెంట్ కీలకంగా మారినట్టు తెలిసింది. అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు చెప్పిన విధంగా ఆపరేషన్స్ చేసినట్టు పోలీసు దర్యాప్తులో వీరిద్దరు వెల్లడించినట్టు సమాచారం. ఎస్ఐబి లాగర్ రూ మ్ నుంచి డిఎస్‌పి ప్రణీత్ రావు అందించిన ఫోన్‌నెంబర్స్, వాయిస్ రికార్డింగ్స్ ఆధారంగా గత ఎలక్షన్స్ సమయంలో రాధాకిషన్ రావు టీమ్ స్పెషల్ ఆపరేషన్స్ చేసిన సంగతి ఇప్పటికే వెల్లడైంది. ఇందులో అధికార పార్టీ మినహా ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలుగా ఉన్న కీలక నాయకుల డబ్బులను పట్టుకున్నారు. కంపెనీల అవసరాల కోసం బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు తీసుకెళ్తున్న డబ్బులను కూడా సీజ్ చేశారు. ముఖ్యనాయకుల అనుచరులు, ఆర్థిక వ్యవహారాలు చూసే సిబ్బంది ఫోన్లను ట్యాప్ చేశారు. డబ్బుతో ప్రయాణించే వారి వివరాలతో నిఘా పెట్టారు. స్పెషల్ ఆపరేషన్‌లో పట్టుకుని సీజ్ చేశారు. ఇలా స్వాధీనం చేసుకున్న డబ్బులో కొంతమాత్రమే లెక్కలు చూపేవారని ఆరోపణలు న్నాయి. పార్టీ ఫండ్, క్యాష్ ట్రాన్స్‌పోర్ట్ చేసేందుకే ఎస్ఐబి,టాస్క్‌ఫోర్స్, ఎస్వోటీ పోలీసులను వాడుకున్నారని పోలీస్ దర్యాప్తులో వెలుగు చూసినట్టు సమాచారం. ఫోన్ ట్యాపింగ్, బ్లాక్ మెయిలింగ్, బడా వ్యాపార వేత్తలు, ప్రముఖ కంపెనీలు, కాంట్రాక్టర్ల ద్వారా రూ.వందల కోట్లు ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేయించారని ప్రత్యేక దర్యాప్తు బృందం గుర్తించినట్టు సమాచారం. ఈ మేరకు నిందితులు తెలిపిన వివరాలతో బాండ్లు కొనుగోలు చేసిన వ్యక్తులు, కంపెనీల వివరాలను సేకరిస్తున్నట్టు తెలిసింది. ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేయడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్టు సమాచారం. ఇందుకుగాను ఆయా సంస్థలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి చేకూరిందనే




కోణంలో పరిశోధన జరుగుతున్నది. ఈ క్రమంలోనే ప్రణీత్‌రావు, రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతన్న స్టేట్‌మెంట్స్ ఆధారంగా సంబంధిత లీడర్లకు నోటీసులు ఇచ్చే అవకా శాలు ఉన్నట్టు సమాచారం. మునుగోడు, హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల సమయంలో ఎలక్షన్ కోడ్ అమల్లోకి రాకముందే ప్రణీత్‌రావు టీమ్ ఆపరేషన్స్ ప్రారంభించింది. గత ప్రభుత్వ పెద్దలు అందించిన ఫోన్ నెంబర్లు ట్యాప్ చేసి, టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందించింది. దీంతో రాధాకిషన్ రావు టీమ్ ప్రతిపక్షపార్టీలకు చెందిన డబ్బు రవాణాను అడ్డుకు న్నారు. దీంతోపాటు హవాలా డబ్బును పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. అయితే, తనిఖీల్లో పట్టుబడ్డ డబ్బు చేతులు మారినట్టు సమా చారం. చాలా మంది హవాలా వ్యాపారులు ఎలాంటి కేసులు నమోదు చేయకుండా ఉండేందుకు అధికారులు అడిగినంత అప్పగించారని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో వెలుగు చూసినట్టు తెలిసింది. వీటికి సంబంధించిన పూర్తి ఆధారాలను ప్రత్యేక దర్యాప్తు బృందం సేకరిస్తున్నట్టు సమాచారం. మరోవైపు తిరుపతన్న, భుజంగరావు వాడిన కంప్యూటర్స్, సెల్‌ఫోన్స్ ను అధికారులు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. సోమవారం నాంపల్లి కోర్టులో రాధాకిషన్ రావును వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ దర్యాప్తు బృందం పిటిషన్ వేయనుంది.

### నా ఫోన్ ట్యాప్ చేసి రూ.కోట్లు వసూలు చేశారు

### రాధాకిషన్‌రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి ఫిర్యాదు

ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నల విచారణ మూడో రోజు కొనసాగింది. మరోవైపు తన మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
01-04-2024
2

## ఎంపీపీపై వీగిన అవిశ్వాసం..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ ఎంపీపీ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం - వీగిపోయింది. ఎంపీపీ మస్తా ప్రభాకర్ వైస్ ఎంపీపీ సుక్కి సుజాత లపై అవిశ్వాసం పెడుతూ గత నెల 13న 9 మంది ఎంపీటీసీలు నిజామాబాద్ ఆర్డిఓ ు నోటీసు అందించారు. దీంతో ఆర్డిఓ రాజేంద్ర కుమార్ శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ పై అలాగే వైస్ ఎంపీపీ పై12.30 ని లకు - అవిశ్వాసంపై ఓటింగ్ జరగాల్సి ఉండగా,8 ఎంపీటీసీ సభ్యులు హాజరై,మా యొక్క కోరం ఇంక రావాల్సింది ఉ ందని వెనుదిరిగి వెళ్ళిపోయారు. తర్వాత సభ్యులు ఎవరు రానందున,దీంతో అవిశ్వాసం వీగినట్లు ఆర్డిఓ రాజేంద్ర కుమార్ ప్రకటించారు.మండల ప్రజారిషత్ కార్యాలయాన్ని సి ఐ సతీష్, మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు, వారి సిబ్బందితో పోలీస్ ఆధినంలోకి తీసుకొని సమయం పూర్తి అయ్యేవరకు ఎలాంటి అల్లర్లకు తవులేకుండా ఎవరిని లోనికి అనుమ తించలేదు . ఎంపీపీ పై అవిశ్వాసం వీగినతరువాత ఆయన సన్నిహితులు షాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఇసుకాసురుల నుండి విముక్తి కలిగించండి

- అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకోండి
- ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి
- స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు
- జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతాం..





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలో ఇసుకాసురుల నుండి విముక్తి కల్పించి, ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఖండ్గావ్ గ్రామస్తులు తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎన్ని సార్లు హెచ్చరించిన ఇసుక అక్రమ రవాణాకు బ్రేకులు పడడం లేదు. ప్రభుత్వం వారానికి రెండు రోజులు అధికారికంగా అనుమతి ఇచ్చిన కూడా అక్రమ దందా ఆగడం లేదు. మండలంలోని ఖండ్గావ్ గ్రామ శివారులో కొందరు అక్రమార్కులు రాత్రి వేళల్లో మంజీరా నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి కొడుతున్నారు. నదుల తీరం వెంబడి రహస్య ప్రాంతంలో ఇసుకను డంపింగ్ చేసి పక్కనే ఉన్న మహారాష్ట్రకు,ఇతర ప్రాంతాలకు తరలించి కాసుల పంట పండించుకుంటున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. పంట సాగు కోసం రైతులు ఏర్పాటు చేసుకున్న పైపులు,బోరు మోటారు వైర్లు సైతం ధ్వంసం చేస్తున్నారని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇసుకను ఎందుకు డంప్ చేస్తున్నారని ఇసుకాసురు లను ప్రశ్నిస్తే తమపైనే దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సార్లు ఇసుక డంప్, ఇసుక అక్రమ రవాణా గురించి రెవెన్యూ, పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని ఇసుక అక్రమ డంప్ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు. ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొడుతున్న ఇసుకాసురుల గురించి నిజామాబాద్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరతామని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

## ఇంతవరకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

### జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం




వృత్తి రీత్యా తనకు సహకరించిన అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ, మోడల్ కళాశాలల ప్రిన్సిపల్ లకు, అధ్యాపకులకు తన పదవి విరమణ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘు రాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం బస్వ గార్డెన్ లో పదవి విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఉ ద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని, వృత్తి రీత్యా యేవరికైన ఇబ్బందులు కలిగించినా అది తన సంస్థ నిబంధనల మేరకు పని చేయించాల్సి ఉంటుంది తప్ప ఉద్దేశపూర్వకంగా గాని వ్యక్తిగతంగానే ఇటువంటి దురుద్దేశపూర్వకంగా వ్యవహరించలేదని ఆయన అన్నారు. తనకు సహకరించిన జిల్లా ఇంటర్ మూల్యాంకన కేంద్రం అధికారి, కాబోయే ఇంటర్ విద్య జిల్లా అధికారి రవికుమార్, ప్రిన్సిపల్ అసోసియేషన్ అధ్యక్షుడు చిరంజీవి, ఇతర ప్రిన్సిపల్ లకు, జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ నాయకులకు, తన కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మూల్యాంకన కేంద్రం అధికారి రవికుమార్తో పాటు పలువురు ప్రసంగిస్తూ రఘురాజ్ చేసిన సేవలను కొనియాడారు.

## మాక్లూర్లో సీతారామాంజనేయ స్వామి ప్రతిష్టాపన మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రములో 04- 04 -2024 పాల్గుణ దశమి గురువారం ఉదయం 9 - 05 నిమిషాలకు నందిపేట్- కేదారిశ్వరఆలయ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ఆశీస్సులతో, శ్రీశ్రీశ్రీ సద్గురు శంకరచార్య విద్యారణ్య భారతి స్వామి కారములచే, శ్రీ లక్ష్మణ సహిత సీతారామాంజనేయ స్వామి దేవత విగ్రహ ప్రతిష్టాపన, మహోత్సవం యుంటుందని మండల ప్రజలు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొని ఆ శ్రీరాముని కృపకు పాత్రులు కావాలని,ఆలయకమిటి, మాక్లూర్ గ్రామ ప్రజలు కోరారు.అలాగే మోహోత్సవం సందర్భముగా నేడు సోమవారం సాయంత్రం 5 గంటల 5 నిమిషాలకు, గణపతి ప్రార్థన, శాంతి పాఠము, గణపతి పూజ, కర్మణ పుణ్యాహావాచనము, రక్షొఘ్న యుంటుందని, నిర్వహణ వేదపండితులు తెలిపారు.

## ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని లింగంపేట మండల కేంద్రం సమీపంలో ఎండిపో యిన వరి పంటను పరిశీలించి, రైతులతో మాట్లా డిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు టి. హరీష్ రావు , జహీరా బాద్ పార్లమెంట్ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ , కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ శాసనసభ్యులు గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హన్మంత్ షిండే, నియోజకవర్గాల ప్రజాప్రతిని ధులు, నాయకులు.

## జిఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ

### ఆర్య నగర్ బ్యాంకు కాలనీ కమ్యూనిటీ హాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్యనగర్ బ్యాంకు కాలనీ కమ్యూనిటీ హాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు సొసైటీ అధ్యక్షులు మూడాల నరేష్ బాబు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ ప్రజ్ఞ వల్లూరు కంటి వైద్య నిపుణురాలు (అయ్యప్ప కంటి ఆసుపత్రి ) కంటి సమస్యలున్న కాలనీవాసులకు పరీక్షలు నిర్వహించి మందులు, డ్రాప్స్ ఉచితంగా అందజేశారు. సుమారు 150 మంది ఈ శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకుని మందులను ఉచితంగా పొందారు. ఈ కార్యక్రమంలో జి ఏ ఆర్ ఎం సొసైటీ ఉపాధ్యక్షురాలు మూడాల లీల సొసైటీ సభ్యులు, కాలనీవాసులు, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళా మండలి సభ్యులు, కాలనీ కమిటీ అధ్యక్షుడు వెనిగళ్ళ సురేష్, కార్యదర్శి జి. రాజ్ కుమార్, కోశాధికారి రమేష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు తిరుమలలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నర్సింగ్ పల్లి లోని ఇందూరు తిరుమల లో నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో దేవనాథ జీయర్ స్వామి, ఆచార్య గంగోత్రి రామానుజ దాసు స్వామి యజ్ఞశాలలో పాంచాహ్నిక హవన కార్యక్ర మంలో మొదటి రోజు అగ్ని ప్రతిష్ట ద్వార తోరం పూజ కుంభ ప్రతిష్ట మాధ్యాహ్నిక పూర్ణాహుతి నిర్వహించారు. గుడధ్వజ ఆరోహణ దేవత ఆహ్వానం జరిపి సంతానార్థులకు గరుడ ప్రసాదం అందించారు. మానసా వాచ కర్మన ఆ దేవదేవుడిని నమ్మితే ఈ కలి కాలంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవు అని దేవనాథ జియర్ స్వామి అన్నారు. ఉత్సవం అంటే లోకం అంత సంతోషించడం, బ్రహ్మోత్సవం అంటే సాక్షాత్తు బ్రహ్మనే లోక కల్యాణం కోసం జరిపించే ఉ త్సవం బ్రహ్మోత్సవం అని ఆచార్య గంగోత్రి రామానుజ స్వామివారు అన్నారు. బ్రహ్మోత్సవాల్లో గరుడుని మొదటగా ఆహ్వానించి ప్రార్థించారు. వైనతేయ ఇష్టి కార్యక్రమాన్ని నిర్వహించి గరుత్మంతుని అనుగ్రహం కోరకు యజ్ఞం నిర్వహిస్తామని అన్నారు. గరుడధ్వజాన్ని ఎగురవేసి సకల దేవతలను ఆహ్వానించడం జరిగుతుందని దేవనాథ జీయర్ స్వామి అన్నారు. మన సకల మనోవాంచలను ఆ దేవదేవునికి చేర్చేది గరుత్మంతుడేనని మన సకల అభిలాషలను మనో వేగంతో ఆ దేవ దేవునికి గరుడు చేర్చుతాడన్నారు. మాతృ ప్రేమ మనల్ని శక్తివంతులని తయారు చేస్తుందని, గరుడు మనోవేగం కంటే వేగంగా ప్రయాణం చెయ్యగల్గుతాడని, వజ్రాయుధం కూడా గరుద్మంతుడి శక్తి ముందు దుందుడుపే, అంత వేగం.. అంత శక్తి గరుడుకి రావడానికి కారణం అతనికి అతని తల్లి వినత పైన గల్గిన భక్తియే అని దేవనాథ జీయర్ స్వామి, ఆచార్య గంగోత్రి రామానుజ స్వామి వారు ప్రవచనం చేశారు. ఉదయం అగ్నిదేవుని ఆహ్వానించి యాగ కార్యక్రమం మొదలు పెట్టారు. ధ్వజారోహణ చేసి గరుడ ప్రసాదం దేవనాథ జీయర్ స్వామి, ఆచార్య గంగోత్రి రామానుజ స్వాముల వారి చేతుల మీదుగా సంతానం లేని దంపతులకు పంచారు. మధ్యాహ్నం తదియారాధనతో కార్యక్రమాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో దేవనాథ జీయరు స్వామి వారు, ఆచార్య గంగోత్రి రామానుజ స్వామివారు, ఆలయ ధర్మకర్తలు ప్రముఖ నిర్మాత శిరీష్, నరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, రవియాదవ్ నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, రాజేశ్వర్, రమేష్, సాయిలు, భాస్కర్, మూర్తి, మురళి, చిన్నయ్య, ప్రమోద్, గంగారెడ్డి, లక్ష్మి, నరేష్, సురేష్, యజ్ఞాచార్యులు ఆచార్య శిఖామణి స్వామి, శ్రీఖర్ ఆచార్య, స్వామి రోహిత్ కుమారాచార్యులు, విజయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్‌లో ఇఫ్తార్ విందు.. మత సామరస్యానికి ప్రతీక రంజాన్



### ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రంజాన్ పండగను పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ ముస్లిం జర్నలిస్టులకు ఇఫ్తార్ విందును అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బైర శేఖర్, కోశాధికారి సందీప్, కార్యవర్గం, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. మతసామరస్యానికి ప్రత్యేకత జరుపుకునే రంజాన్ పండుగను పురస్కరిం చుకొని ఆదివారం ప్రెస్ క్లబ్లో జర్నలిస్టు సోదరులకు ఇఫ్తార్ విందును నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా జర్నలిస్టు మిత్రులకు ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశామని అన్నారు. పవిత్ర రంజాన్ రోజుల్లో ఉపవాస దీక్షతో ఉండే జర్నలిస్టు సోదరులు ఆయురారోగ్యాలతో ఉండి ఆ అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం సామూహికంగా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో అజ్మత్, హైమద్, ఎడ్ల సంజీవ్, బొబ్బిలి నర్సయ్య, బాలాజీ, గోవిందరాజు, రవి చరణ్, రవి కుమార్, రతన్, ఇంగు శ్రీనివాస్, రాజేష్, కొట్టురు సుదర్శన్, రవి నాయక్, అశోక్, కర్క రమేష్, బట్టు శ్రీధర్, శ్రీకాంత్, ముఖిద్, పప్పా ఖాన్, ఎం. ఏ. ఖాన్, జావేద్, అసద్ మాజీద్, అనిల్, హౌస్, సమద్, ఫరూక్ అంజాత్ ఖాన్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
01-04-2024


# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- గెలిపించే పని మీది అభివృద్ధి చేసే పని నాది
- ఎన్నికల కోసమే పసుపు బోర్డ్ తెస్తామని ప్రకటన చేసిన మోడీ ప్రభుత్వం
- సంవత్సరం క్రితమే 15 వేల మద్దతు ధర ఇప్పిస్తామని హామీ ఇచ్చారు
- చక్కెర కర్మాగారాలు ప్రైవేట్ పరం చేసింది తెలుగుదేశం, బీజేపి
- బీఆర్ఎస్ హయాంలో చక్కెర కర్మ గారాలు మూత పడ్డాయి
- కాంగ్రెస్ పార్టీ గెలిచాక ఉపాధి హామీని వ్యసాయనికి అనుసంధానం చేయనున్నాం
- కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మోడీ ప్రభుత్వం ఎన్నికల కోసమే పసుపు బోర్డ్ తెస్తామని ప్రకటన చేశారని ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. సంవత్సారం క్రితమే వరంగల్ సభలో మా నాయకులు రాహుల్ గాంధీ 15 వేల మద్దతు ధర ఇప్పిస్తామని హామీ ఇచ్చారని, మా ప్రభుత్వం రాగనే రాహుల్ గాంధీ హామీ అమలు చేస్తారని అన్నారు. నిజామాబాద్ ముఖ్య నాయకుల సమావేశం రూరల్ నియోజక వర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు అందరూ ముక్త కంఠంతో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని నినాదాలు చేశారు. ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. యావత్ నిజామాబాద్ కాంగ్రెస్ నాయకత్వం నా కోసం పని చేస్తామని చెప్పడం సంతోషకరం అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని భావనతో ప్రజలు ఉన్నారని, దేశంలో కాంగ్రెస్ పార్టీ జండా ఎగురవే యనున్నదన్నారు. జాతీయ స్థాయిలో ఉత్పదక రంగం వ్యవసాయం అని, ఆ వ్యవసాయాన్ని లాభసాటి గా చేసి అభివృద్ధి చేయవల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉంటుందని కానీ మోడీ ప్రభుత్వం అందుకు కృషి చేయలేదన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కోసం ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఎలాంటి బాధ్యత లేని మీ ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని, మద్దతు ధర కోసం చట్ట బద్దత కల్పించడానికి



రాహుల్ గాంధీ ఆ వైపు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులు అప్పుల ఊభి లో కుడుకు పోతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం రైతులను ఆడుకోలేదని అన్నారు. రైతును ఋణ మాపి చేస్తే సోమరి పాతూ అవుతారని చెప్పే మోడీ, అంబానీ ఆదాని లకు 6 వేల కోట్లు మాపీ చేసి వారిని సోమరులు చేయలేదా అని అన్నారు. 2001-02 లో మాత్రమే చక్కెర కర్మాగారాలు ప్రైవేట్ పరం అయ్యాయని, అపుడు తెలుగు దేశం పాత్ర ఎంత ఉందో బీజేపీ ది కూడా అంతే పాత్ర ఉన్నదని అన్నారు. బీ అర్ ఎస్ హయాంలో మూత పడ్డాయన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 78 వేల కోట్ల బడ్జెట్ 63 కోట్లకు ఎందుకు తగ్గింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచాక ఉపాధి హామీని వ్యసాయనికి అనుసంధానం చేస్తామన్నారు. బీజేపి ప్రభుత్వంలో ఎరువులు పెరిగాయన్నారు. రైతాంగానికి పెట్టుబడి కల్పిస్తామని అన్నారు. 2014 లో క్రూడాయిల్ ధర ఏముండే, ఇప్పుడు ఏముందన్నారు. మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం రంగ సంస్థలు అమ్మకానికి పెట్టారన్నారు. విదేశీ మారక ద్రవ్యాన్ని గల్ఫ్ కార్మికులు ఆదాయం సమకురుస్తుంటే గల్ఫ్ బాధితులకు ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వలేదని, గల్ఫ్ కార్మికులు చనిపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్వారా 5 లక్షలు ఇవ్వనున్నామని అన్నారు. బీడీ కార్మికులకు నాలుగు వేలు ఇవ్వనున్నామని, 2014 తరువాత పి ఎఫ్ కట్ అయిన వారందరికీ కూడా అందజేస్తామన్నారు. గెలిచాక తెలంగాణ హక్కుల సాధన కోసం పాటు పార్లమెంట్ లో నా గళం వినిపించి, సాధన కోసం పాటు పడతానని అన్నారు. నిజామాబాద్ నియోజక వర్గం నిర్మాణానికి తోడ్పడుతా అన్నారు. ఇక్కడ నాయకులు పని చేయాలంటే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం నాయకులు ఆ వైపు ఆలోచించే వారు ఉండాలని అప్పుడే రాష్ట్ర లు,జిల్లాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.మోడీ ప్రభుత్వం ఎన్నికల కోసమే పసుపు బోర్డ్ తెస్తామని ప్రకటన చేశారు. మా నాయకులు వరంగల్ సభలో లో ప్రకటించారు పసుపు రైతులకు 15 వేల మద్దతు ధర వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గిట్టు బాటు లేక రైతులు గతంలో కంటే తక్కువగా సాగు చేస్తున్నారని కాంగ్రెస్ కేంద్రంలో గెలిచాక రైతులు పసుపు సాగు ఎక్కువగా చేస్తారని అన్నారు. నాది నిజామాబాద్ నియోజక వర్గం కదా అని ప్రశ్నించారు. మీ మోడీ ఎక్కడి నుంచి పోటీ చేస్తున్నారని అడిగారు.

### ఐదు ఎకరాల లోపు రైతులకు రైతుబంధు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్.. షబ్బీర్ అలీ

బిసీ, ఎస్ సి, ఎస్టీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. మూడు నెలల్లో ఐదు ఎకరాల లోపు రైతులకు రైతు బంధు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ అంటేనే ప్రజల ప్రభుత్వమని గుర్తు చేశారు. అరు సార్లు రైతులు నష్ట పోతే రాని కేసీఆర్ రేపటి నుంచి రైతుల వద్దకు ఏం ముఖం పెట్టుకొని రైతుల వద్దకు పోతావని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ఇందులో ఎలాంటి సందేహం లేదని అన్నారు. బీజేపీ నుంచి పోటీ చేస్తున్న అరవింద్ డి ఎన్ యు కాంగ్రెస్ అని, ధర్మపురి శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నేత అని ఆయన కాంగ్రెస్ నాయకుడని, మొదటి సారి ఎన్నికల్లో అరవింద్ కాంగ్రెస్ పార్టీ శ్రీనివాస్ కొడుకని ఓట్లు వేశారని, గెలిచిన ఐదేళ్లలో నిజామాబాద్ కు ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. కాంగ్రెస్ డబ్బుతో చదువుకొని, ఆస్తులు సంపాదించి మాపై పోటీ చేయడానికి వస్తె చూస్తూ ఉరుకుంటామా తప్ప ఉజ్కుండా ఒడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, ఉర్దూ ప్రెస్ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందాన్, రూరల్ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి, మాజీ చీఫ్ విప్ ఈరవత్రీ అనిల్, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నాయకులు అన్వేష్ రెడ్డి, అరికెల నర్సరెడ్డి, వినయ్ రెడ్డి, ముత్యాల సునీల్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కేశ వేణు, ఆకుల సుజాత, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర్ 20వ వార్షికోత్సవం

### ఎంపీ బీబీ పాటిల్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ కేంద్రానికి అతి సమీపంలో ఉన్న ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారీ మండలం వెంకటాపుర్ గ్రామంలో శ్రీ జగదాంబ మాత, శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర్ 20వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీకి బంజారా సోదరులు ఘణ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మినారాయణ, బాన్సు వాడ కన్వినర్ గుడుగుట్ల శ్రీనివాస్.,కో కన్వినర్ కాపుగాండ్ల శ్రీనివాస్, జిల్లా ఉపాఅధ్యక్షులు పైడిమాల్ లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శిపయ్యాల శంకర్గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,పాలకూర్తి విట్టల్, బోర్లం సాయిరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

### షిరిడి సాయిబాబా దేవస్థానంలో ఎంపీ ప్రత్యేక పూజలు..

బాన్సువాడ నియోజకవర్గం లోని నెమ్లి గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో ఎంపీ బీబీ పాటిల్ ప్రత్యేక పూజలు చేసి వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రివ్యు సమావేశంలో పాల్గొన్న బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అధికార నివాసం నందు వారి అధ్యక్షతన జరిగిన జహీరా బాద్ పార్లమెంట్ ఎన్నికల రివ్యు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ , బాన్స్వాడ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి,, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చంద్ర శేఖర్ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ . కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ , తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ ప్రజలకు అందుబాటులో భారత్ రైస్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బిజెపి పార్టీ బాన్సువాడ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. బాన్సువాడ పట్టణంలోని స్మార్ట్ బజార్ లో భారత్ రైస్ రావడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన భారత్ రైస్ పేద ప్రజలకు అందుబాటులో ఉండే ధర 29 రూపాయలకి కేజీ బియ్యాన్ని అందించడం జరుగుతుంది. భారత్ రైస్ లో విటమిన్స్ ఆయుర్వేదిక్ ఆరోగ్యంగా ఉండడానికి భారత్ రైస్ ప్రవేశపెట్టడం జరిగింది, పేద ప్రజలకు ఉద్దేశించి పెట్టిన భారత రైస్ వాడాలి అని ప్రజలను కోరారు. బాన్సువాడ నియోజకవర్గం బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ భారత్ రేస్ తీసుకోవడం జరిగింది. కార్యకర్తలకు కూడా ఇప్పించడం జరిగింది.

## సిద్ధ రామేశ్వర ఆలయంలో ఘనంగా ధ్వజారోహణం



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

మండలంలోని సిద్ధ రామేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రెండు రోజు ధ్వజారోహణ కార్యక్రమం నేత్ర పర్వంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మఆధ్వర్యంలో ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## జహీరాబాద్ బారాస పార్లమెంట్ నియోజకవర్గం సమావేశం

### మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని కామారెడ్డి , ఎల్లారెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయి బారాస పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు ఆదివారం జరిగాయి. కామారెడ్డి నియోజకవర్గ స్థాయి సమావేశం కామారెడ్డి పట్టణంలోని సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ , ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థాయి సమావేశం లింగంపేట మండల కేంద్రం లోని జి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు టి. హరీష్ రావు , జహీరాబాద్ పార్లమెంట్ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ , కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హన్మంత్ షిండే, నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశాలలో పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాల దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 5 వరకు పొడిగింపు




### తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు,ఆనం చిన్ని వెంకటేశ్వరరావు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

జర్నలిజంలో ఆయా రంగాల్లో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన ఉత్తమ జర్నలిస్టులకు నూతన సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని ఉగాది పురస్కారాలను అందజేయడం జరుగుతుందని,ఉగాది పురస్కారాలకు దరఖాస్తు చేసుకునే వేసులుబాటును ఈ నెల ఐదు తేదీ వరకు పొడిగించడం జరిగిందని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆనం చిన్ని ఒక ప్రకటనలో తెలిపారు. సమాజాన్ని చైతన్య పరిచే బృహత్తర బాధ్యతను నిర్వర్తిస్తున్న పాత్రికేయులను ప్రోత్సహించే లక్ష్యంతో 2024 సంవత్సరానికి గాను ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు అందజేసి సత్కరించి గౌరవించాలనే సంకల్పంతో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సంయుక్తంగా నిర్ణయించడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరాన్ని నమ్ముకుని ఏళ్ల తరబడి పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న వారికి ఈ ఉగాది పురస్కారాలు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయన్నారు. అనివార్య కారణాలవల్ల ఉగాది పురస్కారాలకు దరఖాస్తు చేసుకోని జర్నలిస్టుల కోసం మరో అవకాశాన్ని కల్పించేందుకు గడువు పెంపొందించడం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని జర్నలిస్టులు ప్రకటించిన 31 మీడియా విభాగాల్లో తమ అర్హతలను పరిశీలించుకొని దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మహిళా జర్నలిస్టులు సైతం పలు విభాగాల్లో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారని అనుకున్న వాటికన్నా అధికంగా దరఖాస్తులు రావడంతో గతంలో ప్రకటించిన వాటితో పాటు మరో ఐదు పురస్కారాలు అదనంగా ఇవ్వనున్నట్లు వివరించారు. మహిళా జర్నలిస్టులను ప్రోత్సహించేందుకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో నూ వందల సంఖ్యలో దరఖాస్తులు రావడం శుభ పరిణామం అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా పురస్కార గ్రహీతల వివరాలు ప్రకటించి, ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలుగు రాష్ట్రాల జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు,ఆనం చిన్ని వెంకటేశ్వరరావు తెలిపారు

TIMES OF VARTHA (01-04-24)_times of varha main (13-2).qxd 4/1/2024 6:06 AM Page 4



## లక్ష్మీ నరసింహ స్వామి కి పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

మండల కేంద్రంలోని కుమ్మరి గల్లీలో గల లక్ష్మీ నరసింహ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన హైకోర్టు ప్రముఖ న్యాయవాది పెద్ద బుచ్చి గారి రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు అక్కడికి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## భిక్కనూరులో ఘనంగా ఈస్టర్ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలం బస్వాపూర్ లోని స్థానిక సీఎస్ఐ చర్చిలో ఈస్టర్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. క్రీస్తు నడిచిన సత్యమార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆపదలో ఉన్నవారికి సాయం చేయాలన్నారు. ఈవేడుకల్లో కమిటీ సభ్యులు శ్యాం కుమార్, దేవరాజ్, రవి కుమార్, స్త్రీల మైత్రి సెక్రెటరీ మరియమ్మ, యూత్ సెక్రెటరీ చందు పాల్గొన్నారు



# మెదక్ జిల్లా అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యం

### బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



ప్రస్తుతం తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మరోసారి రాజకీయం వేడెక్కింది. ఇక అన్ని పార్టీలు కూడా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఉన్నాయని చెప్పాలి. ఇక ప్రత్యర్థులను ఓడించేందుకు పావులను కదుపుతూ ఉన్నాయి. ఇక విమర్శలు ప్రతి విమర్శలు ఎప్పటిలాగానే కొనసాగుతూ ఉన్నాయి. కాగా మెదక్ ఎంపీ అభ్యర్థి బరిలో ఏకంగా మూడు పార్టీలు ఎంతో పటిష్టంగానే కనిపిస్తూ ఉన్నాయి. ఒకవైపు బిజెపి దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ను మెదక్ ఎంపీగా నిలబెట్టింది. కాగా రఘునందన్ రావు ఎంత మంచి వ్యాఖ్యాత అన్న విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన మాటలతో ఓటర్లను ఇట్టే ఆకట్టుకోగలడు. ఇంకోవైపు బీఎస్పీని వదిలి కాంగ్రెస్లో చేరిన నీలం మధు ముదిరాజ్ కు బీసీ కోటాలో మెదక్ఎంపీ టికెట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఇంకోవైపు వెంకట్రామిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుంచి బరిలోకి దిగుతున్నారు. అయితే ఈ ముగ్గురు కూడా ప్రస్తుతం పటిష్టమైన అభ్యర్థులు గానే ఉన్నారు అని చెప్పాలి.

ఎవరికి వారు ఓటర్ మహాశయులను ఆకట్టుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారూ. ఇకపోతే ఇటీవల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బిజెపిమెదక్ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఏకంగా కాంగ్రెస్ పాలన గురించి తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓ స్త్రీ రేపు రా అన్న విధంగా పాలను కొనసాగిస్తుంది అంటూ దుబ్బాక మాజీ ఎమ్మెల్యేమెదక్ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు విమర్శించారు. శివంపేట మండలం కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిసెంబర్లో రుణమాఫీ చేస్తా అని రైతులకు హామీ ఇచ్చాడు సీఎం రేవంత్ రెడ్డి. కానీ ఇప్పుడు మొండిచేయి చూపించారు అంటూ రఘునందన్ విమర్శిం చారు. ఇలా రుణమాఫీ చేయకుంటే రైతులు ఏం చేయాలి అంటూ ప్రశ్నించాడు. మెదక్ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తాను అంటూ వ్యాఖ్యానించాడు రఘునందన్ రావు.

## నిజాంపేట మండల కేంద్రంలో రైస్ మిల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్ర పరిధిలో గల నస్కల్ గ్రామంలో ఈరోజు ఆదివారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు నూతన రైస్ మిల్లు ప్రారంభించారు అనంతరం మండల కేంద్రంలో గల ఒక ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించారు నిజాంబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ హరికృష్ణ డాక్టర్ వంశీకృష్ణ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తారని హాస్పిటల్ను ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారుఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ నూతన మండల ఏర్పడి ఐదేళ్లు కావస్తున్న తరుణంలో మండల అభివృద్ధికి కావలసిన నిధులను సమకూర్చామని అలాగే కావలసిన చర్యలను కూడా తీసుకుంటామని ప్రజలకు తెలిపారు అనంతరం కార్యకర్తల సమావేశంలో మైనంపల్లి రోహిత్ సేన ఆడియోను విడుదల చేశారు



# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భువనగిరిలో ఘన స్వాగతం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్, తోపాటు భువనగిరి బిఆర్ ఎస్ పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ లు ఆదివారం ఉదయం ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీరు అందక ఎండిన పంటపొలాలను పరిశీలించేందుకు రోడ్డు మార్గాన బయలుదేరిన వారికి యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి, భువనగిరికి చేరుకోగానే మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి, భువనగిరి, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత మహేందర్రెడ్డి,లతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో పాల్గొన్న బిఆర్ఎస్ కేడర్ ఘనంగా స్వాగతం పలికారు. రైతులకు అండగా ఉంటామని ఆయన భరోసాఇచ్చారు. అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు జనగామ, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో కేసీఆర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం జనగామ జిల్లా దేవరుప్పల మండలం ధరావత్తండాలో పర్యటించారు. దేవరుప్పల మండలం ధరావత్ తండాలో ఎండిన వరి పంట పొలాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బండ ప్రకాష్,పాల్గొన్నారు. ఎమ్మెల్సీ రవీందర్ రావు, క్యామ మల్లేశం తదితరులతో కలిసి పరిశీలించారు.

## బాన్సువాడ నియోజకవర్గంలోని పలు శుభకార్యాలకు హాజరైన పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో శశిరేఖ గార్డెన్ లో రాయికూర్ గోవింద్ రావు మనుమరాళ్లు అన్వి ,మనస్వి ల పుట్టిన రోజు వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. పోతంగల్ మండలం హెగ్డోల్లి గ్రామ మాజీ పార్టీ అధ్యక్షులు నగేష్ చేసిన కందూరు(విందు) కు హాజరయ్యారు.రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలో బీర్కూర్ మాజీ సర్పంచ్ శ్రీమతి ఆవారి స్వప్న - నిఖిల్ కుమారుడు ద్వారక్ పటేల్ కేశకండనం కార్యక్రమానికి హాజరై చిరంజివి ద్వారక్ ను ఆశీర్వదించారు. ఈ శుభకార్యాలలో బాన్సువాడ నియోజకవర్గ అయా మండలాల నాయకులు, ప్రజా ప్రతినిదులు భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

## బాన్సువాడ అయ్యప్ప వ్యవస్థాపక పెద్ద గురుస్వామి బెజుగం శంకర్‌కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ అయ్యప్ప వ్యవస్థాపక పెద్ద గురుస్వామి బెజుగం శంకర్ దంపతులకు ఆదివారం తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్తి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. శాలువా, జ్ఞాపిక తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శబరిమలై ఆరోగ్య మహాపాదయాత్ర గురుస్వామి గురు వినయ్ కుమార్ తో పాటు బాన్సువాడ అయ్యప్ప గురు స్వాములు కొత్తకొండ భాస్కర్, రెడ్డి ముదిరెడ్డి విట్టాల్ రెడ్డి, గంది వెట్ బోడికే శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

## బిక్కనూరులో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1998-1999 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి విద్యార్థులు కుటుంబ సమేతంగా ఏకమయ్యారు. ఈ సందర్భంగా వారి అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు. అనంతరం వారికి పాఠాలు బోధించిన పూర్వ గురువలను సన్మానించారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఉత్సవాలను ఊరూరా ఘనంగా నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి ఉత్సవాలను ఏప్రిల్ 2వ తేదీన మంగళవారం ఊరూరా ఘనంగా నిర్వహించాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు బంబోతుల లింగా గౌడ్, జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ లు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జై గౌడ కార్యాలయంలో ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహుజనుల ఆరాధ్య దైవం ఛత్రపతి శివాజీ సమకాలికులు, అనాటి నిరంకుశ రాజరికపు పాలకులకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోట తో పాటు తెలంగాణ ప్రాంతంలో సుమారు 32 కోటలను జయించి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్నీ అందించిన భారతదేశపు తొలి గొప్ప బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. రవి అస్తమించని ప్రపంచాన్ని పాలించిన అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం చే గొప్పగా కీర్తించబడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర మరియు విగ్రహం లండన్ లో ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ లో భద్రపరచి గౌరవించబడుతున్నదన్నారు. ఏప్రిల్ 2న గ్రామ గ్రామాన గౌడ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, గౌడ కులస్తులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా నాయకులు ఎల్లారెడ్డి ప్రశాంత్ గౌడ్, అంకన్న గారి నాగరాజ్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, కరోల శేఖర్ గౌడ్, పెద మల్లారెడ్డి సుదర్శన్ గౌడ్, ఫ్లెక్సీ ప్రశాంత్ గౌడ్, కోనాపూర్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తుర్కాపల్లి అంజా గౌడ్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ కు అతి సమీపంలో ఉన్న నారాయణఖేడ్ మండల కేంద్రం లో (టి ఆర్ ఎస్ వి) తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు తుర్కాపల్లి అంజా గౌడ్ జన్మదిన వేడుకలు ఆయన ఆత్మీయ మిత్రులు ఘనంగా నిర్వహించారు. కేక్ కాట్ చేసి అందరికి పంచిపెట్టారు.అనంతరం పూలమాలలతో,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన ఆత్మీయ మిత్రులు బైరాపూర్ రవీందర్ గౌడ్,బంటు రాజు,కుర్మా శేఖర్ మాట్లాడుతూ తుర్కాపల్లి అంజా గౌడ్ యువతకు ఆదర్శం ఆయన చిన్న వయసులోనే రాజాకియాలల్లో మంచి పేరు సంపాదించుకున్నారని వారు అన్నారు .రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విద్యార్థుల సమస్యలపై అనునిత్యం కృషిచేశారాని వారు అన్నారు. ఆపదలో ఉన్న వారికీ అండగా నిలిచే గొప్ప మనసున్న వ్యక్తి అని , రానున్న రోజుల్లో రాజకీయలలో మంచిపదవులు చెప్పట్టలని వారు కోరారు...ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి సంఘాం నాయకులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్,తుర్కాపల్లి మాజీ సర్పంచ్ బంటు రాజు,తుర్కాపల్లి మాజీ ఎంపీటీసీ కుర్మా శేఖర్, తదితరులు, పాల్గొన్నారు.

## చిన్నారి ప్రాణం బలిగొన్న బర్త్‌డే కేక్

ఛండీఘర్: పుట్టిన రోజు నాడు కేక్ తినడం వల్ల ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. పుట్టిన రోజే చిన్నారికి చివరి రోజు కావడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. పంజాబ్ లోని పాటియాలాలో మార్చి 24న ఈ దుర్ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. పాటియాలాకు చెందిన 10 ఏళ్ల చిన్నారి మాన్వికి ఈ నెల 24న పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఆన్లైన్ ఆర్డర్ ద్వారా ఓ బ్యాకరీ నుంచి కేక్ తెప్పించుకున్నారు. సాయంత్రం ఏడు గంటలకు కేక్ కట్ చేసి ఆనందంగా పంచుకున్నారు. రాత్రి 10 గంటలకు అందరూ అస్వస్థులయ్యారు. తెల్లవారు జామున 3 గంటలకు వాంతులు ప్రారంభమయ్యాయి. సమీపాన గల ఆస్పత్రికి తీసుకెళ్లగా మాన్వి అప్పటికే చనిపోయిందని డాక్టర్లు నిర్ధారించారని మాన్వి తాతయ్య బాధపడుతు చెప్పారు.

TIMES OF VARTHA (01-04-24)_times of varha main (13-2).qxd 4/1/2024 6:06 AM Page 5



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 01-04-2024



# ఎస్సారెస్పీ కాల్వ కాదు ఎండిపోయింది నీ పార్టీ ఎండిపోయింది

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



ఎస్సారెస్పీ కాల్వ కాదు నీ పార్టీ ఎండిపోయిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తుంగతుర్తి నియోజకవర్గంలో ఎస్సారెస్పీ నీళ్లు రావడంలేదని పంట పొలాలు ఎండిపోయాయన్న పేరుతో తన బీఆర్ఎస్ పార్టీని రక్షించుకోవడం కోసం సుడిగాలి పర్యటన చేస్తున్నాడని మందుల సామేలు అన్నారు. కెసిఆర్ పంట పొలాలకు వెళ్లి నీళ్లు వస్తున్నాయా రావడం లేదా అనే విషయం కూడా ఏ ఒక్క రైతును అడిగి తెలుసుకోలేదన్నారు. ఎస్సారెస్పీ కాలువకు పంట పొలాలకు ప్రభుత్వం నేడు తుంగతుర్తి నియోజకవర్గం లో నీటిని అందజేస్తుందన్నారు. కోటి ఎకరాల పేరుతో కాళేశ్వరంని లేకుండా చేసిన ఘనత కెసిఆర్ దేన్నారు. ఎంపీ ఎలక్షన్లలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. రైతులు, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యమని అందులో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలలోని ఐదువందలకి గ్యాస్ సబ్సిడి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్,రైతుబంధును కూడా రాష్ట్ర ప్రభుత్వం అందించిదన్నారు. గత యాసంగి సీజన్లో రైతులు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించకపోగా కనీసం పరామర్శ కూడా చేయని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని అందిస్తుంటే అందించడం లేదని ఓట్ల కోసం తిరిగి గెలుపు కోసం ఆరాటపడుతున్నారన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అటు కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ధరూరి యోగానందచార్యులు, ఎస్ వైఎల్ఎన్ దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్,ఇందుర్తి కరుణాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, జీడి వీరస్వామి,నిద్ర సంపత్,దర్శనపు కృష్ణమూర్తి,వెంకట్ రెడ్డి, జనార్ధన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెట్టింగ్‌లు పెట్టడం నేరం

### ఐపిఎల్ క్రికెట్ టోర్నీ సందర్భంగా బెట్టింగ్ పై నిఘా
### బెట్టింగ్ ప్రలోబాలకు గురిచేస్తే కటిన చర్యలు తప్పవు
### బెట్టింగ్ సంస్కృతికి దూరంగా ఉండాలి
### సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




సూర్యాపేట జిల్లా పోలీస్ హెచ్చరిక,ఐపీఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా జిల్లాలో బెట్టింగ్ లాంటి వాటిపై పోలీస్ శాఖ నిగా ఉంచిందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఒక ప్రకటనలో తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దీనివల్ల జీవితాలు ఆర్థికంగా నష్టపోయి, కుటుంబాలు నాశనం అవుతున్నాయని, బెట్టింగ్ సంస్కృతికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత బెట్టింగ్ మాఫియా మాయలో పడవద్దు అని ఎస్పీ కోరినారు. ఇది అత్యంత ప్రమాదకరమైనది వ్యసనం అన్నారు. బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ బెట్టింగ్ లు, ప్రత్యక్ష బెట్టింగ్ లపై నిఘా ఉంచాము అన్నారు. పౌరులను, యువతను, విద్యార్థులను ఎవరైనా బెట్టింగులకు ప్రోత్సహించిన, బెట్టింగులు పెట్టడానికి ప్రలోభాలకు గురిచేసిన అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల, యువత యొక్క నడవడికపై, ఆర్థిక పరమైన అవసరాలపై గమనిస్తూ ఉండాలని కోరారు. బెట్టింగ్ లకు పాల్పడేవారి, బెట్టింగ్ నిర్వాహకులు, మధ్యవర్తులు ఎవరైనా ఉంటే ఎలాంటి వారి సమాచారం స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు, సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712686026 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఎలిమ్. ఎమ్.బి. చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




యేసుక్రీస్తు పునరుధన పురస్కరించుకొని ఈస్టర్ పండుగను బాలానగర్ లోని ఎలిమ్ ఎమ్.బి చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారు జామున నుంచి వేడుకలు కనుల పండుగా ప్రారంభమయ్యాయి. ఈస్టర్‌ను పురస్కరించుకుని సూర్యోదయ ఆరాధన పాస్టర్ రేవ్. జీకే. ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యప్రసంగీకులు చర్చ్ పాస్టర్ రేవ్. జీకే. ప్రసాద్ ప్రత్యేక ఈస్టర్ సందేశాన్ని అందించారు, మరణాన్ని జయించి తిరిగి సజీవుడైన దేవుడు, యుగయుగాలకు యేసయ్య సజీవుడై ఉంటాడన్నారు. క్రీస్తు సమాదిలోంచి లేచిన శుభవేళనే ఈస్టర్ పండుగగా జరుపుకుంటున్నామన్నారు. క్రీస్తు మనకోసం మరణించి తిరిగి లేచాడన్నారు. ఆయన శాంతి, ప్రేమ, క్షమాపణ, కరుణ గుణాలను అనుసరిస్తూ వాటిని పాటి స్తూ సమాజంలో క్రీస్తును పోలినడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ చైర్మన్ ఎంజే. పరంజ్యోతి, కార్యదర్శి సుదర్శనం, కోశధికారి సంజీవ్, ఇతర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు...

# తాగునీరు కలుషితం కాకుండా చూడాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



తాగునీరు కలుషితం కాకుండా చూడాలని మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. మండలంలోని రామేశ్వరంపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలో గల వాటర్ ట్యాంకులను పరిశీలించారు. అక్కడ ఉన్న మురికి నీటి గుంటలను ఆయన చూసి ఇబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామంలో మురికి గుంతలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# గొందళి సమజ్ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : ఏకనాథ్ దునిగే

### ంవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన గొందళి సమాజ్ సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గొందళి సమాజ్ సంఘం అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమూల రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాథ్ దునిగే.ఆదివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.తిరిగి వారికె పూలమాల వేసిన సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం ఏక్ నాథ్ దనిగే మాట్లాడుతూ గొందళి సమాజ్ సంఘం అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని ప్రత్యేక కార్పొరేషన్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గొందళి సమాజ్ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,వెంకట యాదవ్, బస్సు రాము,తదితరులు ఉన్నారు...

# అందోజు రిసెప్షన్ వేడుకలకు హాజరైన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి ఆందోజు శ్రీనివాస చారి కుమారుడి రిసెప్షన్ వేడుకలకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అందోజు నాగమణి శ్రీనివాసచారి దంపతుల కుమారుడు పవన్ కుమార్ చారితో కీర్తి శ్రీ వివాహం గత నెల 28 గురువారం రోజున అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది,కాగా శనివారం సాయంత్రం సాగర్ రింగ్ రోడ్ సమీపంలో గల ఈదులకంటి రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో కీర్తిశ్రీ పవన్ కుమార్ చారి రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించగా కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.



# బీజేపీలో భారీగా చేరిన వివేకానందనగర్ వాసులు..

### బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు..
### ఈటెల రాజేందర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి మోదీ కి కానుకగా ఇద్దాం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ లో గల వివేకానందనగర్ వాసులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెక్రటరీ పులిగొళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, మాధవరం కాంతారావు సమక్షంలో బిజెపి పార్టీ చేరారు. వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోదీ సారధ్యంలో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి మోదీ కి కానుకగా ఇద్దామని అన్నారు. చేరినవారిలలో వి చెల్లయ్య, రమేష్, గణేష్, రవి తదితరులున్నారు.

# శేరిసతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీలో ఈస్టర్ పండుగ వేడుకలు..

### యేసు క్రీస్తు జీవితం మానవాళికి గొప్ప శాంతి సందేశాన్ని అందిస్తుంది : బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఈస్టర్ పండుగ సందర్భంగా కెపిహెచ్బి కాలనీ బస్టాప్ వద్ద ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసిన కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు, యేసు క్రీస్తు జీవితం మానవాళికి గొప్ప శాంతి సందేశాన్ని అందిస్తుందని, మరణాన్ని జయంచి తిరిగి సజీవుడైన దేవుడు యుగయుగాలకు యేసు ఆరాధ్య దేవుడు..ఈ సందర్భంగా బండి రమేష్ పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సేరి సతీష్ రెడ్డి, మేకల మైకేల్ ,జార్జ్ హెర్బర్ట్, ప్రవీణ్ , సంజీవ్, రజిత, మారుతి, వాణి, సుజాత ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌లో చేరిన కేశవరావుకి శుభాకాంక్షలు

### తెలియజేసిన తూము వినయ్ కుమార్,తెల్ల హరికృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కే కేశవరావుని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదగా కలిసిన కూకట్ పల్లి మూసాపేట్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, తూము నిఖిల్, పుప్పాల వివేక్, విజయ్, సంతోష్, అవినాష్, బాబు టింకు, పవన్, శ్రీకాంత్, జయమ్మ, లక్ష్మి, సోనాలి, భాగ్యమ్మ తదితరులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో మళ్లీ మీరు చేరుతున్న సందర్భంగా చాలా సంతోషమని వ్యక్తం చేస్తూ వారికి ఇవే మా ఆహ్వానాలు అని తెలియజేస్తూ, మీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో మరింత బలోపితం చేస్తూ, రాష్ట్రంలో కాకుండా దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా కలిసి మనం పని చేద్దామని తెలియజేస్తూ వారినీ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

# 5 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా పట్టణ కేంద్రాలలో 39 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఐకెపి ఆధ్వర్యంలో 103 ఎఫ్‌పిఓ 10, పిఎసిఎస్ 274 డీసీఎంఎస్ 12 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు . ఈ కేంద్రాలను ఏప్రిల్ 5వ తారీఖు నుంచి ప్రారంభిస్తామని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు. మెదక్ హవేలీ ఘనపూర్ పాపన్నపేట ప్రాంతాలలో తొలిత ప్రారంభిస్తారు. ఏప్రిల్ 15లోగా అనిత కేంద్రాలను దశలవారీగా ప్రారంభిస్తామని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
01-04-2024



# నల్లబెల్లిలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

### పునరుత్తానుడు యేసు ప్రభు పాస్టర్ సుమన్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఘనంగా ఈస్టర్ పండుగ నిర్వహించారు. పునరుత్థానుడు ఏసుప్రభువు అని పాస్టర్ సుమన్ కొనియాడారు. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకుని నల్లబెల్లిలోని ఎకిలేషియా పెంతకోస్తూ చర్చిలో భక్తులు తెల్లవారుజామున నుండే ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పాస్టర్ సుమన్ మాట్లాడుతూ... గుడ్ ఫ్రైడే రోజున సిలువపై అసువులు బాసిన యేసు మూడో రోజు సమాధుల నుండి తిరిగి లేచి భక్తులకు దర్శనమిచ్చారన్నారు. క్రీస్తు పునరుత్థానం చేసిన మహోన్నతమైన రోజును ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా ప్రార్థనలు చేయడం జరిగిందని తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున నుండే కొండలవద్ద ప్రార్థనలు చేసి కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలో ఏసు ప్రభు కోసం ప్రత్యేక పాటలు ఆలపించారు. మండలంలో పలు చర్చ్ లు సందడిగా కనిపించాయి. ఈ వేడుకల్లో అబ్రహం, ఏలియా, కరుణాకర్, ప్రవీణ్, అంబేద్కర్, కుమార స్వామి, భాస్కర్, అనిల్ తదితర భక్తులు పాల్గొన్నారు.



# ఐనవోలు మల్లన్నకు ప్రత్యేక పూజలు..





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని జాతర బ్రహ్మోత్సవాల 11వ ఆదివారము వారాంతపు జాతర కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలలో భాగంగా శ్రీ స్వామి కళ్యాణం, అభిషేకాలు, అర్చనలు, కొడెను కట్టి, బోనం వండి, పట్నం వేసి, శావతీసి (రథంతిప్పి) భక్తులు మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. శ్రీ స్వామి వారి దర్శనం కోసం దేవాలయమునకు వచ్చు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేశామని తెలిపారు.

## మోడీని గద్దెదించాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)..

అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. ఇప్పుడు వస్తున్న ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునే చివరి అవకాశమని, స్పష్టం చేశారు. ఒకవేళ పూర్తిస్థాయిలో ఓటు వేయకపోతే వారి మ్యాచ్ ఫిక్సింగ్ ఫలిస్తుందని, అదే జరిగితే రాజ్యాంగం ధ్వంసమవుతుందని రాహుల్ హెచ్చరించారు. రాజ్యాంగం అనేది ప్రజల గొంతుకని, అది నాశనమైతే దేశం అంతమవుతుందని వెల్లడించారు. 400 కి పైగా సీట్లు వస్తే తాము రాజ్యాంగం మారుస్తామని ఓ బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలను కూడా రాహుల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

### ఆర్ఎస్ఎస్, బిజెపి కూటమి 'విషం' : ఖర్గే

ఆర్ఎస్ఎస్, బిజెపి కూటమిని దేశాన్ని 'నాశనం చేసిన విషం'గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం అభివర్ణించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో అధికార పార్టీని ఓడించేందుకు ప్రతిపక్షాలన్నీ సంఘటితం కావాలని ఖర్గే పిలుపు ఇచ్చారు. ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, 'ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించేందుకే' అనిచెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అర్విందు కేజ్రీవాల్, ఝార[illegible]ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అరెస్టు తరువాత 'ప్రజాస్వామ్యానికి ఎదురైన ముప్పు'ను ఎత్తిచూపడం ర్యాలీ లక్ష్యం. కేజ్రీవాల్, సోరెన్ భార్యలు కూడా ర్యాలీకి హాజరై, ప్రసంగాలు కూడా చేశారు. 'మనం సమైక్యం కావలసిన అగత్యం ఉంది. అప్పుడే మనం బిజెపితో పోరాడగలం. మనం పరస్పరం విమర్శించుకుంటూ, పోరాడుతుంటే కృతకృత్యులం కాలేం' అని ఖర్గే అన్నారు. 'ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకే. మనం సంఘటితంగా పోరాడాలి' అని ఖర్గే అన్నారు. మోడీని, ఆయన సిద్ధాంతాన్ని తొలగించనంత వరకు దేశం పురోగమించజాలదనిఖర్గే సూచించారు. ప్రతిపక్షాలను, వాటి నేతలను బెదరించేందుకు సంస్థలను ప్రధాని దుర్వినియోగం చేస్తున్నారని, బిజెపి ప్రభుత్వాల స్థాపన కోసం వాటి ప్రభుత్వాలను కూలుస్తున్నారని కూడా ఖర్గే ఆరోపించారు.

### మోడీ ప్రభుత్వం కింద 'నియంతృత్వం' : ఉద్ధవ్ థాక్రే

శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాక్రే ర్యాలీలో మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం కింద దేశం 'నియంతృత్వం'గా మారిందని ఆరోపించారు. బిజెపికి అధికార చ్యుతి కలిగించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'మేము ఇక్కడ ఉన్నది ఎన్నికల ప్రచారానికి కాదు. ప్రజాస్వామ్య పరిరక్షణకే మేము ఇక్కడ ఉన్నాం ఇది ఏ తరహా ప్రభుత్వం? మీరు ఆరోపణలు చేయండి. ప్రభుత్వం ప్రజలను జైలుకు పంపుతోంది' అని ఆయన అన్నారు. 'మన సోదరీమణులు ఇద్దరు పోరాడుతున్నారు. సోదరుడు ఎందుకు వెనుక ఉండాలి? కనుక మనం సోదరీమణులు కల్పనాజీ, సునీతాజీ కోసం ఇక్కడ ఉన్నాం. మేము మాత్రమే కాదు. దేశం మొత్తం మీ వెనుకే ఉంది' అనిఆయన అన్నారు. ఇడి, సిబిఐ, ఆదాయపు పన్ను శాఖను బిజెపి దుర్వినియోగంచేస్తోందని ఉద్ధవ్ ఆరోపించారు. ఆ మూడు సంస్థలూ తమ మిత్రులు కాదని వారు ప్రకటించాలి అని ఉద్ధవ్ కోరారు. ఆప్ ఢిల్లీ రాష్ట్ర కన్వీనర్ గోపాల్ రాయ్ మాట్లాడుతూ, దేశ చరిత్రను పలు మార్లు మార్చిన చారిత్రక ప్రదేశం రామ్‌లీలా మైదాన్ అని పేర్కొన్నారు. 'వారు (బిజెపి) లోక్‌సభ ఎన్నికలలో గెలిచినట్లయితే దేశం పరిణామాలు ఎదుర్కొంటుంది. ఇది మన అందరికీ చావో రేవో పరిస్థితి. మీ పని నుంచి వచ్చే రెండు నెలల పాటు సెలవు తీసుకొని, మన ప్రజాస్వామ్యం పరిరక్షణకు శాయశక్తులా కృషి చేయండి' అని గోపాల్ రాయ్ సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుల నియామకాలు

### వర్ధన్నపేట ఎద్దు సత్యనారాయణ, పర్వతగిరి జాటోత్ శ్రీనివాస్ నాయక్



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కే.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు ఆదివారం వర్ధన్నపేట మండల అధ్యక్షుడిగా ఎద్దు సత్యనారయణ యాదవ్, పర్వతగిరి మండల అధ్యక్షుడిగా జాటోత్ శ్రీనివాస్ నాయక్, సేవాదళ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా మోహన్ గౌడ్ లను నియమిస్తూ, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు నూతన అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ... తమ నియామకాలకు సహకరించిన ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, అందుకు తాము అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, తంగేళ్ల తిరుపతి, హసన్ పర్తి, ఐనవోలు మండలాల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, సమ్మెట మహేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, కొండేటి బాలకృష్ణ, సారంగపాణి, అక్బర్, పార్టీ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మార్నేని వెంకటేశ్వరరావు, మధు చంద్ర గౌడ్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల సతీష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీ వల్లే రైతుకీ దుర్గతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రకృతి వైపరీత్యాలని, వ ర్షాభావ పరిస్థితులను ప్రభుత్వ వైఫల్యంగా చూపాలని ప్ర యత్నించే నీచమైన ప్రవృత్తికి ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకు లు పాల్పడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆ యన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం డిసెంబర్ 7వ తేదీ అధికారంలోకి వచ్చిందని, అప్పటికే వ ర్షాకాలం గడిచిపోయిందని, నాగార్జునసాగర్‌లో నీళ్లు లేని కారణంగా మొదటిపంటకే నీరు ఇవ్వని గత పాలకులు, రెండో పంటకి సాగునీరు ఇవ్వాలని హేతుబద్ధత లేని డిమాండ్ చేయడం వారి దుర్బుద్ధికి తార్కాణమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాపాలను ఈ 100 రోజుల ప్రభుత్వానికి రుద్దాలనుకోవడం నీచమైన రాజకీయాలకు నిదర్శమన్నారు. అనుమతులు లేకుండా, అధికారులు చెప్పినా వినకుండా, ప్రక్క రాష్ట్రాలు నీటిని తరలిస్తున్నా, కళ్లు మూసుకుని రిజర్వాయర్లు ఖాళీ చేసిన ప్రబుద్ధులు మాకు నీతులు చేప్పే స్థాయి కాదని ఎద్దేవా చేశారు. నీటి నిర్వహణ మీద కనీస దృష్టి పెట్టకుండా, మంచినీటి కోసం ప్రక్క రాష్ట్రాలని అడుకోవాల్సిన దుస్థితి తీసుకొచ్చిన నాయకుడు కెసిఆర్‌నేని మండిపడ్డారు. రైతుబంధు పథకం మే నెల వరకు ఇచ్చిన ఘనత సొంతం చేసుకున్న ప్రభుత్వం మీది కాదా, కేవలం రైతుబంధు పేరు మీద మిగతా పథకాల్లో విత్తన సబ్సిడీ, ఇన్ ఫుట్ సబ్సిడీ, యాంత్రీకరణ పథకం, డ్రిప్ స్ప్రింకర్ల మీద సబ్సిడీలన్ని ఎత్తివేసి చిన్న, సన్నకారు రైతులకు కోలుకోనీయలేని దెబ్బతీశారని విమర్శించారు. గోదావరి వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన రైతులకు రూ. 1000 కోట్లు ఇస్తామని చెప్పి ఒక పైస కూడా ఇవ్వలేదని, గత తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో ఏనాడైన ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన ఏ ఒక్క రైతునైనా ఆదుకోలేదని, కనీసం గత ఎన్నికల ముందు ప్రకటించిన రూ. 10వేలు నష్టపోయిన రైతులందరికి ఇచ్చారా అంటూ నిలదీశారు. కేవలం మెదటి విడతగా రూ. 150 కోట్లు మంజూరు చేసి, రెండో విడతగా ఏప్రిల్ మాసంలో కురిసిన వడగళ్ళ వానలకు నష్టపోయిన రైతులకు రూ. 304 కోట్లకు జీవో రిలీజ్ ఇచ్చి ఎందుకు డబ్బులు విడుదల చేయలేదన్నారు. మే నెలలో సంభవించిన పంట నష్టాన్ని కనీసం సర్వే చేయించలేదని, ఎన్నో రకాలుగా రైతులను అధోగతి పాలు చేసి, ఏ మొహం పెట్టుకొని ఇప్పుడు పరామర్శకు వెళుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ పలికే మాయ మాటలు నమ్మడానికి ఇప్పుడు ఏ తెలంగాణ రైతు సిద్ధంగా లేరని, పంటల బీమా పథకం ఎత్తేసి, అంతకన్నా గొప్ప పథకాన్ని తెస్తామని ప్రగల్భాలు పలికి, రైతుల నోట్లో మట్టి కొట్టారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన రాష్ట్రీయ కృషీ వికాస్ యోజన, సాయిల్ హెల్త్ మేనేజ్ మెంట్, జాతీయ ఉద్యాన పథకం ఇలా ఒకటేంటి అన్ని పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా , ఏ ఒక్క పథకం అమలు చేయకుండా రైతుల ఉసురు పోసుకున్నారన్నారు. వ్యవసాయరంగమే కాదు, అన్ని వ్యవస్థలను కుప్పకూల్చి, అవినీతిమయం చేసిన ఘనత గత పాలకులదేనని, ధాన్యం కోనుగోలులో బ్యాంకు గ్యారంటీలు విచ్చలవిడిగా ఇచ్చి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 50 వేల కోట్లు అప్పులు మిగిల్చి ఆ కోనుగోలును ఏనాడు సక్రమంగా నిర్వహించలేదన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



ఆదివారం శంకర్‌పల్లి మున్సిపల్ లో గల మూడవ వార్డులో మహిళలతో పరిచయ వేదికలో మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమరత్ పాల్గొన్నారు. ఈ పరిచయ వేదిక కార్యక్రమంలో మూడో వార్డులో గల మహిళలతో జ్యోతి భీమ్ భరత్ ఇష్టా గోస్ట్ గా మాట్లాడారు. వాళ్ల యొక్క కష్టసుఖాలు అన్నీ తెలుసుకున్నారు. కాంగ్రెస్ చేపట్టినటువంటి ఆరోగ్యారెంటీల పథకం 100 రోజులలోనే దాదాపుగా నాలుగు పథకాలు నెరవేర్చిందని తెలిపారు. అదేవిధంగా త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలిపారు. మహిళలు ఇకపై ఎలాంటి దిగులు లేకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు దాదాపు మహిళలకు కేటాయించిందని అని అన్నారు. కావున ఇకపై మహిళల కష్టాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళలకు అన్నయ్యగా వ్యవహరించి కష్టాలు తీరుస్తాడని ఆమె అన్నారు. ఈ పరిచర్య వేదిక కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పమ్మ, మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షురాలు రమ్య రెడ్డి, సుధ గాని స్వర్ణలత, శారద, ప్రశాంత్, శ్రీకాంత్, సుదగాని ప్రేమ్, మరియు మూడో వార్డుకు సంబంధించిన 50 మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా..

### మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవేందర్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ వార్డ్ నెంబర్, బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు మునుకుంట్ల దేవేందర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత 20 సంవత్సరాల రాజకీయ అనుభవంలో ఇటువంటి రాజకీయాలు ఎన్నడు ఎక్కడ చూడలేదు. స్థిరత్వం లేని రాజకీయాలు. కనీస విలువలు పాటించని ప్రజా ప్రతినిధులు. ప్రజాస్వామ్యం కోసం ప్రజల కోసం రాజకీయాలు కాకుండా తమ స్వార్థం, తమ ఆస్తులకోసం, తమ పదవులను కాపాడుకోవడం కోసం, తమ అస్తిత్వాన్ని కోల్పోవడం దారుణమన్నారు. తమ స్వార్థాలకు ఎంతటికైనా దిగజారడం దౌర్భాగ్యపు, దుర్మార్గపు రాజకీయాలు కొనసాగుతున్న సమయంలో వాటికి దూరంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## స్పీడ్‌గా సిట్ దర్యాప్తు

(మొదటి పేజీ తరువాయి)..

ఫోన్ ట్యాప్ చేశారని రియల్ ఎస్టేట్ వ్యాపారి సంధ్యా శ్రీధర్ రావు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో రాధాకిషన్‌రావుపై ఫిర్యాదు చేశారు. తన ఇంటికి వచ్చి రాధాకిషన్‌రావు రూ.కోట్లు తీసుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపన్నల విచారణ మూడో రోజు కొనసాగింది. వారిద్దరూ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా మరికొంత మందికి నోటీసు లిచ్చేం దుకు దర్యాప్తు బృందం సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీసు ఉన్నతాధికారులు అరెస్టయ్యారు. తాజాగా ఇద్దరు అదనపు ఎస్పీల వాంగ్మూలం ఆధారంగా, మరికొంత మంది పేర్లు తెరపైకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. వెస్ట్ జోన్ డిసిపి విజయ్‌కుమార్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం కొనసాగిస్తున్న దర్యాప్తులో భాగంగా రాధాకిషన్‌రావుతో పాటు భుజంగరావు, తిరుపతన్నలు వెల్లడించిన వివరాలను పోలీసులు క్రాస్ చెక్ చేస్తున్నారు. ట్యాపింగ్ వ్యవహారం ఒక్కటే కాకుండా, టాస్క్‌ఫోర్స్‌లో సుదీర్ఘకాలం కీలకంగా ఉన్న రాధాకిషన్ రావుకు సంబంధించి మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి. మరోవైపు ఫోన్ ట్యాపింగ్‌తో అక్రమంగా కోట్ల రూపాయలు కూడబెట్టారంటూ కొంతమంది బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.

### వ్యాపారినీ విచారించిన సిట్

టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావుపై ఫిర్యాదు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సంధ్యా శ్రీధర్‌రావుని అధికారులు విచారించారు. న్యాయవాదితో కలిసి విచారణకు హాజరైన ఆయన వాంగ్మూలాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందం రికార్డు చేసింది.

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)..

ఆవేదన వ్యక్తం చేసింది.

### రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతా

రైతుల గోడు ఆలకించిన కేసీఆర్.. వారికి ధైర్యం చెప్పారు. ఏ రైతును పలకరించినా కన్నీరే వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టకాలంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తానని.. ఎండిన వరి పొలాలకు ఎకరానికి రూ.25 వేలు నష్ట పరిహారం వచ్చేలా చేస్తానని చెప్పారు. ఎన్ని కష్టాలెదురైనా మళ్లీ 24 గంటల కరెంట్‌ను సాధించుకుందామన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ వెంట మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేశం, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, కర్ణ ప్రభాకర్ ప్రభాకర్ తో పాటు పలువురు మాజీ శాసనసభ్యులు రాష్ట్ర నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీపీ గుండె గాని కవితా రాములు గౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

